క్లుప్తంగా

నూతన కమిటీ ఎన్నిక

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని యెహోవా చర్చిలో మంగళవారం జరిగిన సమావేశంలో మండల పాస్టర్ల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఇశ్రాయేల్, ఉపాధ్యక్షుడిగా తిమోతీ, ప్రధానకార్యదర్శిగా కేవీ ఇసాక్, సంయుక్త కార్యదర్శిగా శ్రీనివాస్‌పీటర్, కోశాధికారిగా కేఫా ఇశ్రాయేల్, కార్యవర్గసభ్యులుగా కేవీ మోజెస్, మేరమ్మ ఎన్నికయ్యారు.

ఆలయ హుండీ లెక్కింపు

రామన్నపేట : మండలంలోని వెల్లంకి గ్రామంలోని శ్రీ ఎల్లమ్మతల్లి దేవాలయ హుండీని మంగళవారం సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో లెక్కించారు. హుండీ ఆదాయం రూ.33,750 వచ్చిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయచైర్మెన్ పున్న నారసింహ, కర్రె రమేష్, పరమేష, పోచబోయిన నర్సింహ, గంట వెంకట్‌రెడ్డి, సోమయ్య, ఉపేంద్రచారి, మహేష్ పాల్గొన్నారు.

108, 102వాహనాల తనిఖీ

మోత్కూరు : మున్సిపాలిటీ కేంద్రంలోని 108, 102 వాహనాలను మంగళవారం ఎమర్జెన్సీ మెడికల్ ఎగ్జిక్యూటివ్ శ్రీనివాస్ తనిఖీ చేశారు. అంబులెన్సుకు సంబంధించిన రికార్డులను, డ్రగ్స్, మెడికల్ ఎక్విప్‌మెంట్లను పరిశీలించారు. గర్భిణులు 102 వాహనాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఈఎంటీ తొంట భాస్కర్, పైలట్ సైదులు, కెప్టెన్ మహేష్ పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములను పేదలకు పంచాలి

ఆలేరురూరల్ : మండలంలోని ప్రభుత్వ భూములను పేదలకు పంచాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించిన మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అర్హులైన పేదలకు ఎలాంటి షరతులు లేకుండా డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇవ్వాలని, ఇంటి స్థలాలు ఉన్న పేదలకు రూ.5లక్షలు ఇవ్వాలన్నారు. ప్రభుత్వ హామీలు నేరవేర్చకపోతే ఆందోళనలు తీవ్రతరం చేస్తామన్నారు. కార్యక్రమంలో ఆయిల్ సత్తయ్య, మాటల జానమ్మ, చౌడబోయిన పరుశురాములు, పోతు ప్రవీణ్, దూడల లింగం, బొడ్డు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

నూతన బస్టాండ్ నిర్మించాలి

బొమ్మలరామారం : మండల కేంద్రంలో ప్రయాణికుల సౌకర్యార్థం నూతన బస్టాండ్‌ను నిర్మించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు దాసరి పాండు అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం జరిగిన కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కనీస మౌలిక వసతులు లేని బస్టాండ్‌తో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్ర భుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నేరవేర్చడంలో విఫలమైందన్నారు. కార్యక్రమంలో సల్లూరి కుమార్, ర్యాకల శ్రీశైలం, బ్రహ్మచారి, లక్ష్మ య్య, ఎల్లయ్య, రమేష్, నర్సింహ, పున్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ నియామకాలు రద్దుచేయాలి



మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న బాధితులు

భువనగిరిటౌన్ : ఎలాంటి సమాచారం ఇవ్వకుండా భువనగిరి మున్సిపాలిటీలో చేపట్టిన 28మంది పారిశుద్ధ్య కార్మికుల నియామకాలను రద్దు చేయాలని దరఖాస్తుదారులు డిమాండ్ చేశారు. అక్రమ నియామకాలను నిరసిస్తూ మంగళవారం మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికుల పోస్టులకు 189మంది దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. అయితే, అధికారులు ఇంటర్వ్యూలు, ధ్రువపత్రాలను పరిశీలించకుండానే నియామకాలు చేపట్టారని వాపోయారు. ఒక్కో పోస్టుకు రూ.60వేల చొప్పున వసూలు చేశారని ఆరోపించారు. అధికార పార్టీ నాయకులు మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కమిషనర్, మున్సిపల్ పాలక వర్గ సభ్యులు కలిసి ఏక పక్షంగా నియామకాలకు సహకరించారని ఆరోపించారు. వెంటనే అందరి సమక్షంలో నియమకాలు చేపట్టాలని లేని పక్షంలో కలెక్టరేట్ ఎదుట ఆదోళన చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో బాధిత సంఘం నాయకులు దాసరి మధు, ముడుగుల అనంద్, లక్ష్మీనారాయణ, నల్ల హేమలత, చంద్రకళ, దేవరకొండ వసంత, సిరిపింగ సునీత, నల్ల వెంకటేష్, బింగి మధు, అనిత, ఉమేష్, నర్సింగరావు, సాయి, అరవింద్, శ్యాంకుమార్, దినేష్, చందు, మంజుల ఉన్నారు.

బహిరంగ సభను జయప్రదం చేయాలి

మోత్కూరు : ఖమ్మంలో నిర్వహించనున్న బీఆర్‌ఎస్ బహిరంగ సభను విజయవంతం చేయాలని మోత్కూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొణతం యాకూబ్‌రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ బహిరంగ సభకు బీఆర్‌ఎస్ నాయకులు తరలి రావాలన్నారు. ఆయన వెంట బీఆర్‌ఎస్ మండల అధ్యక్షులు రమేష్, పట్టణ అధ్యక్షుడు కల్యాణ్‌చక్రవర్తి, కార్యదర్శి గజ్జి మల్లేషం, వనం స్వామి తదితరులు పాల్గొన్నారు.

హడలెత్తిస్తున్న వీధి కుక్కలు

- వీధుల్లో గుంపులుగా తిరుగుతూ దాడి
- భయభ్రాంతులకు గురవుతున్న ప్రజలు
- పట్టించుకోని అధికారులు



వీధుల్లో స్వైరవిహారం చేస్తున్న కుక్కలు

రాజాపేట : మండలంలో వీధి కుక్కలు స్వైర విహారం చేస్తూ ప్రజలను హడలెత్తిస్తున్నాయి. పలు గ్రామాల్లో కుక్కల బెడద తీవ్రంగా ఉండడంతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. రాత్రి వేళల్లో ఒంటరిగా, వాహనాలపై వెళ్లే వారిపై దాడి చేసి గాయపరుస్తుండడంతో ప్రజలు బయటకు రావాలంటేనే జంకుతున్నారు. ప్రధానంగా రాజాపేట, పాముకుంట, బొందుగుల, సింగారం, పారుపల్లి, రఘునాథపురం, రేణికుంట గ్రామాల్లో కుక్కల బెడద ఎక్కువగా ఉంది. గత నెల రోజుల క్రితం సింగారంలో ముగ్గురిపై, మల్లగూడెంలో ముగ్గురిపై , పాముకుంటలో నలుగురిపై ఒకే రోజు దాడిచేసి గాయపరిచాయి. మండల పరిధిలో గతేడాది కాలంలో 303 మంది కుక్కకాటుకు గురయ్యారని అధికారులు చెబుతున్నారు.

లేగదూడలు, గొర్రెల మందలపై..

రాత్రి సమయాల్లో కుక్కలు వ్యవసాయ బావుల వద్ద కట్టేసిన లేగదూడలు, గొర్రెల మందలపై దాడులు చేసి చంపితింటున్నాయని పలువురు రైతులు వాపోతున్నారు. గతంలో రాజాపేట గ్రామంలో రైతులు కుంట్ల నర్సిరెడ్డి, గాండ్ల నర్సింగరావు, ఊట్కూరి అశోక్ గౌడ్, పారెల్లి శంకరయ్య, శ్రీను, గుర్రం స్వామి, కుంట్ల కర్ణాకర్‌రెడ్డి, చిగుళ్ల సిద్దులుకు చెందిన లేగదూడలపై దాడికి పాల్పడి చంపివేశాయి. కుక్కల బెడదను అరికట్టాలని పలుమార్లు అధికారులకు విన్నవించిన పట్టించుకోవడం లేదని పలువురు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కుక్కల బెడదను అరికట్టాలని పలువురు కోరుతున్నారు.

కుక్కల బెడదను అరికట్టాలి



వ్యవసాయ బావుల వద్ద కట్టివేసిన లేగదూడ్లపై రాత్రివేళల్లో కుక్కలు దాడి చేసి చంపి తింటున్నాయి. ప్రధాన వీధుల్లో గుంపులు గుంపులుగా కుక్కలు తిరుగుతుండడంతో బయటకు వెళ్లాలంటేనే భయమేస్తుంది. అధికారులు స్పందించి కుక్కలను నియంత్రించాలని కోరుతున్నాం.

– గాండ్ల నర్సింగరావు,
పాల సంఘం చైర్మన్, రాజాపేట

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

- ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పుతున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

రామన్నపేట : గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. మండలంలోని ఇంద్రపాలనగరం గ్రామానికి చెందిన పలువురు నాయకులు మంగళవారం బీఆర్‌ఎస్‌లో చేరారు. పార్టీలో చేరినవారికి ఆయన గులాబీ కండువాలను కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలో కష్టపడి పనిచేసే కార్యకర్తలకు తగిన గుర్తింపు, గౌరవం దక్కుతుందన్నారు. గడపగడపకు సంక్షేమ పథకాలను అందిస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రంలో మూడోసారి అధికారంలోకి రావడం ఖాయమన్నారు. సీఎం కేసీఆర్ చేపడుతున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. పార్టీలో చేరినవారిలో ఇంద్రపాల శంకర్, తంగడపల్లి ఎల్లయ్య, మంటి మల్లేశం, రమేష్, సంబోగు స్వామి, అంజయ్య, పుట్టల ముత్యాలు, నీరుడు నరేష్, మహేష్, రవి, అశోక్, సిద్దయ్య, శేఖర్, సైదులు తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు గర్దాసు విక్రం, కాటపల్లి యాదయ్య, లింగస్వామి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌ఓసీ అందజేత..

బాచుప్పల గ్రామానికి చెందిన పిండి నర్సింహకు మంజూరైన రూ.లక్ష ఎల్‌ఓసీని మంగళవారం ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అందజేశారు. ఆయనవెంట ఎంపీటీసీ దోమల సతీష్, నాయకులు బొక్క పురుషోత్తంరెడ్డి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గెలుపోటములను సమానంగా స్వీకరించాలి



అడ్డగూడూరు : క్రీడాకారులకు నగదు అందజేస్తున్న మందుల సామేల్

అడ్డగూడూరు : క్రీడాకారులు గెలుపోటములను సమానంగా స్వీకరించాలని గిడ్డంగుల మాజీ చైర్మన్ మందుల సామేల్ అన్నారు. మంగళవారం మండలంలోని మానాయికుంటలో చెగువేరా సేవా యూత్ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా నిర్వహిస్తున్న ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి గ్రామీణ కబడ్డీ పోటీలను ఆయన పరిశీలించారు. అనంతరం యూత్ క్లబ్‌కు రూ.5వేలు అందజేశారు. కార్యక్రమంలో యూత్ సభ్యులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

యువత క్రీడల్లో రాణించాలి

యాదగిరిగుట్ట రూరల్: యువత క్రీడల్లో రాణించాలని బీజేపీ రాష్ట్ర నాయకుడు సుధగాని హరిశంకర్ గౌడ్ అన్నారు. మండలంలోని తాళ్లగూడెం గ్రామంలో సుధగాని ఫౌండేషన్ సహకారంతో, వివేకానంద యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడలు మానసిక ఉల్లాసానికి తోడ్పడుతాయన్నారు. స్నేహభావంతో టోర్నీల్లో పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఈదులకంటి భాస్కర్, బీజేపీ మండల అధ్యక్షుడు కళ్లెం శ్రీనివాస్ గౌడ్, కసావు శ్రీనివాస్, మైసయ్య, కరుణాకర్, మధు, మహేష్, సాయి కుమార్, ప్రేమ్ చంద్, పూర్ణ, భువన చంద్ర, కపిల్, సిద్దులు, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ : గ్రామీణ క్రీడలతో క్రీడాకారులకు గుర్తింపు లభిస్తుందని నేలపట్ల ఎంపీటీసీ తడక పారిజాత మోహన్ అన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని గ్రామంలో నిర్వహించిన వాలీబాల్ పోటీల విజేతలకు మంగళవారం బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ రంగం అంబాలుకేశవులు, వార్డు మెంబర్ పిల్లలమర్రి లలితనగేష్, గుర్రం ప్రమోద్, బూడిద లింగస్వామి, గంగాదర్, రమేష్, జగన్, శ్రీధర్, లింగస్వామి, మత్స్యందర్ పాల్గొన్నారు.

క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయి

భూదాన్‌పోచంపల్లి : క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయని ఎంపీపీ మాడ్గుల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని దేశ్‌ముఖి గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని నిర్వహించిన దేశ్‌ముఖి ప్రీమియర్ క్రికెట్ టోర్నమెంట్ ముగింపు సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దుర్గం స్వప్న నరేశ్‌యాదవ్, ఎంపీటీసీ చిల్లర జంగయ్య, ఉపసర్పంచ్ మాధురి మశ్చేందర్, పీఏసీఎస్ డైరెక్టర్ దుర్గం శ్రీశైలం, వార్డు సభ్యులు ఇందిరా బాలమల్లేశ్, దాసర్ల కొండయ్య, రాజారాం, నూకల అశోక్, దేవేందర్, మహిపాల్, దుర్గం జంగయ్య, దాసర్ల జంగయ్య, శ్యామ్, కుమార్ పాల్గొన్నారు.

బీజేపీ బూత్ కమిటీలను బలోపేతం చేయాలి



తుర్కపల్లి : సమావేశంలో మాట్లాడుతున్న హరిశంకర్‌గౌడ్

తుర్కపల్లి : క్షేత్రస్థాయిలో బీజేపీ బూత్ కమిటీలను బలోపేతం చేయాలని బీజేపీ రాష్ట్ర నాయకుడు సుదగాని హరిశంకర్‌గౌడ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో శక్తి కేంద్రాల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్రం ప్రవేశపెడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని, రాబోయే రోజుల్లో రాష్ట్రంలో బీజేపీ జెండా ఎగురుతుందన్నారు. పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాల్సిన సమయం వచ్చిందన్నారు. గంధమల్ల ప్రాజెక్టును కట్టి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తామని ఈ ప్రాంత రైతులను సీఎం మోసం చేశారని, అనేక ఉద్యోగాలు ఇస్తున్నామని నోటిఫికేషన్లకే పరిమితమయ్యారని అన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు కొక్కొండ లక్ష్మీనారాయణ, అసెంబ్లీ కన్వీనర్, చెరిగే శ్రీనివాస్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పడాల శ్రీనివాస్, బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆకుల సైదులు, రమేశ్, నాయకులు నర్సింహులు, పురుషోత్తమ్‌రెడ్డి, శేఖర్‌యాదవ్, చత్రునాయక్, రమేశ్‌నాయక్, మేకల పాండు, నర్సింహాయాదవ్, రామచంద్రం, వెంకటేశ్, చాంద్ పాషా, సాయి, వేణు పాల్గొన్నారు.

బీజేపీ అధికారంలోకి రావడం ఖాయం

మోటకొండూర్ : వచ్చే ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు వట్టిపల్లి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో నిర్వహించిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పి.తిరుమలరెడ్డి, జోరుక ఎల్లేష్, తండ కృష్ణ, పన్నాల చంద్రశేఖర్‌రెడ్డి, చిర్ర రవి, గంగపురం నరేష్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ బలోపేతానికి కృషి చేయాలి

బొమ్మలరామారం : బీజేపీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని బీజేపీ రాష్ట్ర నాయకుడు సుధగాని హరిశంకర్ గౌడ్ అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం నిర్వహించిన ఆ పార్టీ శక్తి కేంద్రాల ఇన్‌చార్జ్‌ల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రంగా రామాగౌడ్, మండల అధ్యక్షుడు జగ్గర్ల ఆనంద్‌గౌడ్, ఎంపీటీసీ ఫక్కీరు రాజేందర్ రెడ్డి, తిరుమల కృష్ణాగౌడ్, శంకర్, పాండు, నర్సింహ, బైరగోని మహేష్ గౌడ్, కుమార్, గూలారి నర్సింహ, రాజయ్య, శ్రీకాంత్ నాయక్, ఆంజనేయులు, మహేష్, పరుశురాములు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తెలుగుభాష గొప్పదనాన్ని తెలుసుకోవాలి



ఉపాధ్యాయుడిని సన్మానిస్తున్న జనసేన నాయకులు

చౌటుప్పల్ : ప్రతిఒక్కరూ తెలుగుభాష గొప్పదనాన్ని తెలుసుకోవాలని జనసేన పార్టీ మండల అధ్యక్షుడు పర్నె శివారెడ్డి అన్నారు. జనసేన పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం శ్రీకృష్ణదేవరాయల జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా 45 ఏళ్లుగా తెలుగు బోధన చేస్తున్న ప్రైవేటు ఉపాధ్యాయులు చిట్టిపోలు వెంకటేశంను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పెద్దగోని లింగస్వామి, ఎర్రగోని భాస్కర్, ఎండీ. భాషీం, మర్ల శ్రీశైలం, చెరుకు లింగస్వామి, వెంకటేష్, సతీష్, మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రతిఒక్కరూ పరిసరాల పరిశుభ్రత పాటించాలి

భువనగిరి టౌన్ : ప్రతిఒక్కరూ పరిసరాల పరిశుభ్రత పాటించాలని మున్సిపల్ చైర్మన్ ఆంజనేయులు అన్నారు. మంగళవారం వివిధ వార్డుల్లో పర్యటించి పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఆరుబయట చెత్త వేయకుండా చెత్త సేకరణ వాహనాలకు చెత్తను ఇవ్వాలని కోరారు. భువనగిరి పట్టణాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామన్నారు. అనంతరం పట్టణంలో 32వ వార్డులో బస్తీ దవఖానా ఏర్పాటు పనులను, 11వ వార్డులోని టీచర్స్ కాలనీలో నిర్మిస్తున్న పార్కు ప్రహరీ నిర్మాణ పనులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు గోమారి సుధాకర్‌రెడ్డి, అందె శంకర్, వేణుగోపాల్ రెడ్డి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అమెరికాలో మనోళ్ల పండుగ



భువనగిరి : పట్టణానికి చెందిన డాక్టర్ జయశ్రీ, దిడ్డి బాలాజీ కు టుంబ సభ్యు లు అమెరికాలోని కెంటికి రాష్ట్రంలో మంగళవారం కనుమ పండుగ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. వారి ఇంటి ఎదు ట ముగ్గులు వేసి బొమ్మల కొలువును ఏర్పాటు చేశారు. వేడుకల్లో కుటుంబ సభ్యులు శృతి, ప్రణీత్ తదితరులు పాల్గొన్నారు.

‘కంటి వెలుగు’ను సద్వినియోగం చేసుకోవాలి



గుండాల : కంటి వెలుగు కేంద్రం ఏర్పాట్లను పరిశీలిస్తున్న డీఎల్‌పీఓ కె.యాదగిరి



రామన్నపేట : మాట్లాడుతున్న సర్పంచ్ శిరీష

భువనగిరి టౌన్ : ఈ నెల 19నుంచి ప్రారంభం కానున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు అన్నారు. మంగళవారం పట్టణంలోని 2వ వార్డు శృతినగర్‌లో కంటివెలుగు కార్యక్రమం ఏర్పాటుకు స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బి.నాగిరెడ్డి, కౌన్సిలర్ ఏవీ కిరణ్‌కుమార్, అధికారులు పాల్గొన్నారు.

రామన్నపేట : ఈ నెల 19నుంచి రామన్నపేటలో నిర్వహించనున్న రెండో విడత కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవా లని సర్పంచ్ గోదాసు శిరీషాపృథ్వీరాజ్ అన్నారు. కంటి వెలుగుపై కార్యక్రమంపై మంగళవారం నిర్వహించిన గ్రామసభలో ఆమె మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ గాదె జలేందర్‌రెడ్డి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ చంద్రశేఖర్, వైద్యాధికారి అశ్వినీకుమార్, ఎంపీటీసీ ఎండీ రెహాన్, పంచాయతీ కార్యదర్శి ఖదీర్ వార్డుసభ్యులు లెంకల జ్యోతి, గొలుసుల ప్రసాద్, జహీరాబేగం పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): ఈ నెల 19 నుంచి మండలంలో నిర్వహించనున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల వైద్యాధికారి విలియం కేరి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

భూదాన్‌పోచంపల్లి : కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మండల వైద్యాధికారి యాదగిరి అన్నారు. మంగళవారం పట్టణ కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కంటి వెలుగు కార్యక్రమంపై వైద్యసిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ నెల 19న మున్సిపాలిటీలోని ముక్తాపూర్‌లో, సాయినగర్ గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభమవుతుందని తెలిపారు. కార్యక్రమంలో వైద్యాధికారిణి శ్రీవాణి, కపిల, ఉమారాణి, సూపర్‌వైజర్ అరుంధతి, కంటి వెలుగు టెక్నిషియన్స్, డేటా ఎంట్రీ ఆపరేటర్స్, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

కంటి వెలుగు కేంద్రం ఏర్పాట్ల పరిశీలన

గుండాల : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కేంద్రాన్ని మంగళవారం డీఎల్‌పీఓ కె.యాదగిరి పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాలలో పారిశుద్ధ్య పనులను, మరుగుదొడ్లను పరిశీలించారు. కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ జి.శ్రీనివాసులు, మండల వైద్యాధికారి హైమావతి, ఎంపీఓ జనార్దన్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, పీహెచ్‌సీ సిబ్బంది పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రానికి చెందిన శాంతినికేతన్ హైస్కూల్‌కు చెందిన 2010–11 ఎస్సెస్సీ బ్యాచ్ పూర్వ విద్యార్థులు మంగళవారం ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాబుద్ధులు నేర్పించిన ఉపాధ్యాయులకు శాలువా కప్పి, మెమెంటో అందజేసి సన్మానించారు. అనంతరం పూర్వ విద్యార్థులు ఆటపాటలతో అలరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ దామోదర్‌రెడ్డి, హెచ్‌ఎం లక్ష్మీనారాయణ, మేనేజింగ్ డైరెక్టర్ తిరుమల్‌రెడ్డి, ఉపాధ్యాయులు అశోక్, లత, పవిత్ర, నరేందర్, శిరీష, దినేశ్ యాదవ్, శ్రీకాంత్, సందీప్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, మాధవరెడ్డి, శ్రీను, వెంకటేష్, ప్రియాంక, శిరీష, స్వాతి, శైలజ, శ్రావ్య, భావన, మమత, ఉష పాల్గొన్నారు.

సృజనాత్మకతను వెలికితీసేందుకే ముగ్గుల పోటీలు



ముగ్గులను పరిశీలిస్తున్న బీజేపీ నాయకులు

యాదగిరిగుట్ట : మహిళల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు ముగ్గుల పోటీలు తోడ్పడతాయని బీజేపీ రాష్ట్ర నాయకుడు పడాల శ్రీనివాస్, ఆలేరు అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాసు, జిల్లా మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు సుర్వి లావణ్య, సీనియర్ నాయకులు రచ్చ శ్రీనివాస్ అన్నారు. పట్టణంలోని బుచ్చిదాసు ఆశ్రమంలో బీజేపీ మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి రాజమణి శంకర్‌గౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం ని ర్వహించిన ముగ్గుల పోటీలను ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో రాధ, వనజారెడ్డి, కళమ్మ, సుజాత, రేఖ, స్వరూప, సుజాత తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని ఇంద్రియాల గ్రామానికి చెందిన కన్నెమోని భాగ్యమ్మకు ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి సహకారంతో సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన రూ.60వేలు, దారావత్ రవికి రూ.60వేలు, దారావత్ పద్మకు రూ.60వేల చొప్పున మంజూరైన చెక్కులను మంగళవారం సర్పంచ్ దొడ్డి అలివేలు, ఎంపీటీసీ యాదగిరి అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బండి కృష్ణగౌడ్, రైతు సమన్వయసమితి కోఆర్డీనేటర్ గరిసె జంగయ్య మాజీ మార్కెట్‌కమిటీ డైరెక్టర్ నోముల మాధవరెడ్డి, బీఆర్‌ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు పెద్దిరెడ్డి యాదగిరి, రాము, యాదగిరి, బాల్‌రెడ్డి, పోచయ్య, ఎర్ర శంకరయ్య, రాజారాం, శివాజీ, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

చేవెల్లి ప్రవీణ్‌కు సన్మానం

మోత్కూరు : ఇటీవల విజయవాడలో జరిగిన జాతీయ స్థాయి సౌత్ జోన్ షూటింగ్ బాల్ పోటీల్లో సత్తా చాటిన మోత్కూరు మండలం ముశిపట్ల గ్రామానికి చెందిన యువకుడు చేవెల్లి ప్రవీణ్‌ను మంగళవారం గ్రామస్తులు, యువకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పైళ్ల విజయనర్సిరెడ్డి తదితరులు ఉన్నారు.

రాజేశ్వర్‌కు..

రామన్నపేట : శ్రీ లక్ష్మీనరసింహ శతకాన్ని రచించిన భూదాన్‌పోచంపల్లి పట్టణానికి చెందిన వడ్డేపల్లి రాజేశ్వర్ మంగళవారం మండలంలోని వెల్లంకి గ్రామంలోని ఆచార్య కూరెళ్ల గ్రంథాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా దాశరథి పురస్కార గ్రహీత డాక్టర్ కూరెళ్ల విఠలాచార్య ఆయనను అభినందించి సన్మానించారు. కార్యక్రమంలో గ్రంథపాలకుడు తాటిపాముల స్వామి, నర్సింహ తదితరులు ఉన్నారు.

సంక్షేమ పథకాలపై కళాజాతా

గుండాల : మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం తెలంగాణ సాంస్కృతిక కళా సారథి ఆధ్వర్యంలో ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలపై ప్రజలకు ఆట, పాట రూపంలో కళాజాతా కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో లింగస్వామి, చరణ్‌రాజ్, శంకర్, నరేందర్, సంధ్య, రంగన్న, జహంగీర్, లావణ్య, జ్యోతి పాల్గొన్నారు.

ప్రభుత్వ భూముల వివరాలు ఇవ్వాలని వినతి

బొమ్మలరామారం : మండలంలోని ప్రభుత్వ భూముల సమగ్ర సమాచారం ఇవ్వాలని ఎంపీపీ చిమ్ముల సుధీర్‌రెడ్డి మంగళవారం తహసీల్దార్ పద్మసుందరికి వినతిపత్రం అందజేశారు. మండలంలోని ఆయా గ్రామాల్లో ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అవుతున్నాయని ఆరోపణలు వస్తున్న నేపథ్యం వాటి పరిరక్షణకు గ్రామాల వారీగా వివరాలను సేకరిస్తున్నట్లు ఆయన తెలిపారు.

ఉచిత వైద్యశిబిరం



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

గుండాల : మండలంలోని పెద్దపడిశాల గ్రామంలో పీడీఎఫ్ ఆధ్వర్యంలో ఆశ్రయం అండ్ ఆఫ్ హోఫ్ సంస్థ సౌజన్యంతో మంగళవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో పీడీఎఫ్ సంస్థ అధ్యక్షులు వి.కేశవులు, సంస్థ సభ్యులు కొండల్‌రావు, ఉప సర్పంచ్ ప్రమోద్, మహేష్, చందు, పోతరబోయిన సత్యనారాయణ, ఎం.వెంకన్న, సైదులు, కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం అందజేత

భువనగిరి : మండలంలోని తుక్కాపురం గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు గడసందుల లక్ష్మయ్య మంగళవారం అనారోగ్యంతో మృతి చెందారు. పైళ్ల ఫౌండేషన్ సహకారంతో రూ.10వేల ఆర్థికసాయాన్ని ఆ పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు పాండు, ఎంపీటీసీ రాసాల మల్లేష్, గ్రామ శాఖ అధ్యక్షుడు శేఖర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పుట్ట వీరేష్, సత్యనారాయణ, పురుషోత్తం, శ్రీశైలం, కిష్టయ్య, వెంకయ్య, రాజయ్య, నర్సిరెడ్డి పాల్గొన్నారు.

అడ్డగూడూరు : మండల పరిధిలోని బొడ్డుగూడెం గ్రామానికి చెందిన నీలం పాండు శంకరమ్మల కుమారుడు మృతి చెందాడు. మృతుడి కుటుంబ సభ్యులను కాంగ్రెస్ నాయకుడు వడ్డేపల్లి రవి మంగళవారం పరామర్శించారు. అనంతరం రూ.5 వేల ఆర్థికసాయం అందజేశారు. కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు కొమ్ము నాగరాజుతో ఆధ్వర్యంలో పలువురు నాయకులు కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ కొమ్ము సత్యనారాయణ, బాలరాజు, దేవయ్య, ఆంద్రయ్య, లింగయ్య, వెంకట్డి, శేఖర్, మురళి, సురేందర్‌రావు, మహేష్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి మృతి చెందిన కొమ్మరాజుల యాదయ్య కుటుంబానికి, రహీంఖాన్‌పేటలో అనారోగ్యంతో మృతి చెందిన సీనీయర్ కాంగ్రెస్ నాయకుడు తాల్లపెల్లి నర్సయ్య గౌడ్ కుటుంబాలకు రూ. 5వేల చొప్పున మంగళవారం బీర్ల ఫౌడేషన్ ఆధ్వర్యంలో చైర్మన్ బీర్ల అయిలయ్య ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి, సర్పంచ్ జన్నాయికోడె నగేష్, పీఏసీఎస్ డైరెక్టర్ తాల్లపెల్లి స్వామి, నర్సింహచారి, పోతగాని మల్లేషం గౌడ్, భాస్కర్, శ్రీశైలం పాల్గొన్నారు.

గోదావరి జలాలు అందించాలి

ఆత్మకూరు(ఎం): భీమలింగం, బునాదిగాని కాల్వల ద్వారా గోదావరి జలాలు అందించాలని రైతు సంఘం మండల అధ్యక్షుడు వంటిపెంటి గోపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని పల్లెర్లలో జరిగిన రైతు సంఘం సమావేశంలో మాట్లాడారు. బస్వాపురం రిజర్వాయర్ నుంచి గోదావరి జలాలను ఆత్మకూరు(ఎం) మండలం పల్లెర్ల, కూరెల్ల తదితర గ్రామాలకు అందించాలని కోరారు. రైతులకు ఒక లక్ష వరకు రుణమాఫీ చేస్తామన్న ప్రభుత్వం రూ. 25వేల వరకు మాత్రమే రుణమాఫీ చేసిందన్నారు. సమావేశంలో సీపీఎం మండల కార్యదర్శి వేముల భిక్షం, నాయకులు బోయిన స్వామి, కృష్ణారెడ్డి, యాదిరెడ్డి పాల్గొన్నారు.

కొనసాగుతున్న దీక్ష

వలిగొండ : మండలంలోని వేములకొండ గ్రామాన్ని మండలం చేయాలని డిమాండ్ చేస్తూ అఖిల పక్షాల ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన దీక్ష మంగళవారం కొనసాగింది. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ పరిపాలన సౌలభ్యం కోసం ప్రభుత్వం మండలం ఏర్పాటు చేయాలని దీక్ష చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో సామ రాం రెడ్డి, లక్ష్మీ బాలయ్య,సంతోష్, వెంకన్న, సుదర్శన్, అంజయ్య, రసూల్, శంకరయ్య పాల్గొన్నారు.



దీక్షలో పాల్గొన్న అఖిలపక్ష నాయకులు